క్లుప్తంగా

అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తాం

ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి



బీఆర్ఎస్‌లో చేరిన వారితో ఎమ్మెల్యే మంచిరెడ్డి

తుర్కయంజాల్: నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి అన్నారు. ఆదివారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ ఇంజాపూర్‌కు చెందిన సుమారు 150 మంది బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే గులాబి కండువాలను కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ బొక్క రవీందర్ రెడ్డి, బొక్క గౌతమ్ రెడ్డి, బొక్కగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

కళాకారుల పాత్ర ఎనలేనిది

జెడ్పీటీసీ దశరథ్‌నాయక్



కళాకారులకు నగదు అందజేస్తున్న జెడ్పీటీసీ దశరథ్‌నాయక్

కడ్తాల్: తెలంగాణ ఉద్యమంలో కళాకారుల పాత్ర ఎనలేనిదని, ప్రతి ఒక్కరూ వారిని ప్రోత్సహించాలని, జెడ్పీటీసీ, రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ దశరథ్‌నాయక్ పేర్కొన్నారు. మంగళవారం జర్పుల రాధాకృష్ణ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కోలాట కళాకారులకు ప్రోత్సాహకంగా రూ.30 వేలు, గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో 30 చీరలు పంపిణీ చేశారు. సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్‌గుప్తా, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పర మేశ్, ఎంపీటీసీ లచ్చిరామ్‌నాయక్, సర్పంచ్ లు నాగమణి, హంశమోత్యానాయక్, ఉప సర్పంచ్ రామకృష్ణ, లక్‌పతినాయక్, పాల్గొన్నారు.

అంబేడ్కర్ యూత్ అధ్యక్షుడిగా రవీందర్



రవీందర్‌ను సన్మానిస్తున్న సంఘం నాయకులు

కడ్తాల్: కర్కల్‌పహాడ్ గ్రామ అంబేడ్కర్ యూత్ అధ్యక్షుడిగా దుంపల రవీందర్‌ను ఎన్నుకున్నారు. మంగళవారం గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సంఘం సభ్యులు రవీందర్‌ను ఘనంగా సన్మానించారు. రాబర్ట్ కలెవ్, రాజు, జహంగీర్, సురేందర్, మధు, రాజు, మహేశ్‌బాబు, వీరేశ్ పాల్గొన్నారు.

గ్రామాలు, తండాల అభివృద్ధే లక్ష్యం

ఎంపీపీ కమ్లీమోత్యానాయక్



డ్రైనేజీ నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న కమ్లీమోత్యానాయక్

కడ్తాల్: గ్రామాలు, తండాల అభివృద్ధికి ప్రతీ ఒక్కరు భాగస్వాములు కావాలని ఎంపీపీ కమ్లీమోత్యానాయక్ అన్నారు. మంగళవారం గోవిందాయిపల్లి తండాలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు ఎంపీపీ భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామాలు, తండాల సంక్షేమానికి పెద్ద మొత్తంలో నిధులు మంజూరు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రామునాయక్, ఉప సర్పంచ్ శిరీష, మాన్యనాయక్, చత్రునాయక్, సంతోష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నోట్‌బుక్స్ పంపిణీ



పుస్తకాలు అందజేస్తున్న ప్రశాంత్‌కుమార్‌రెడ్డి

ఇబ్రహీంపట్నం: బంటి యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులను ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి తనయుడు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు మంచిరెడ్డి ప్రశాంత్‌కుమార్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి అన్ని రంగాల్లో రాణించాలన్నారు. సీఐ రామకృష్ణ, మాజీ మున్సిపల్ చైర్మన్ భరత్‌కుమార్, వైస్ చైర్మన్ యాదగిరి, శివసాయి, మహేశ్‌లు పాల్గొన్నారు.

తలకొండపల్లిలో..

తలకొండపల్లి: లక్ష్య సాధన కోసం విద్యార్థులు విద్యాభ్యాసం చేయాలని నిర్మాణ్ ఫౌండేషన్ చైర్మన్ ఏలె వెంకట్ నారాయణ అన్నారు. చుక్కాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల్లో 250 మంది విద్యార్థులకు నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. సర్పంచ్ కిష్టమ్మ, హైమావతి, ఉప సర్పంచ్ శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీటీసీ యాదయ్య, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



కడ్తాల్: ఎంపీడీవో కార్యాలయం వద్ద జెండా ఎగుర వేసిన ఎంపీపీ కమ్లీ మోత్యానాయక్



హయత్‌నగర్: తట్టి అన్నారంలో కౌన్సిలర్ దేవిడి గీత



తుర్కయంజాల్: జెండావిష్కరిస్తున్న డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు వంగేటి



యాచారం: మండల పరిషత్ కార్యాలయం వద్ద జెండావిష్కరణలో ఎంపీపీ కొప్పు సుకన్య తదితరులు

త్రివర్ణం.. అందరికీ స్ఫూర్తి



ఇబ్రహీంపట్నం కార్యాలయంలో ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి, గ్రంథాలయ సంస్థ చెర్మన్ వెంకటరమణారెడ్డి

జిల్లా పరిధిలో మంగళవారం స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయా ప్రభుత్వకార్యాలయాలు, తహసీల్దార్, మండలపరిషత్, ఎంపీడీవో, రైతు సేవాసహకార సంఘాల్లో అధికారులు, ప్రజాప్రతినిధులు జాతీయ జెండాను ఆవిష్కరించారు.

– సాక్షి, నెట్‌వర్క్



తలకొండపల్లి: సింగిల్‌విండో కార్యాలయంలో జెండా ఆవిష్కరణలో పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి



ఆమనగల్లులో జెండా ఎగురవేస్తున్న సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేశ్



మంచాలలో పాల్గొన్న ఎంపీపీ నర్మద తదితరులు



ఇబ్రహీంపట్నం రూరల్: ఆదిబట్ల మున్సిపాలిటీ కార్యాలయం వద్ద జెండావిష్కరిస్తున్న నాయకులు



ఇబ్రహీంపట్నం: డీసీసీబీ కార్యాలయం వద్ద జెండావిష్కరించిన చైర్మన్ మనోహర్‌రెడ్డి



కడ్తాల్: జెండావిష్కరణ చేసి ప్రతిజ్ఞ చేస్తున్న నాయకులు, రైతులు

బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం



యాచారం: రవీందర్ కుటుంబ సభ్యులకు సాయం అందజేస్తున్న స్నేహితులు



నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్సీ నారాయణ్‌రెడ్డి తదితరులు

తలకొండపల్లి: కోరింతకుంట తండాకు చెందిన రాత్లావత్ శ్రీను ఇటీవల మృతిచెందాడు. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గోలి శ్రీనివాసురెడ్డి మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశఖర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ అనంతరెడ్డి, ఉప సర్పంచ్ రవి, తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

ఖానాపూర్,కర్కాస్‌తండాకు చెందిన నవీన్, రఘురాంనాయక్‌లు సోమవారం రాత్రి రోడ్డు ప్రమాదంలోమృతిచెందారు. మంగళవారం ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణ్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జడ్పీటీసీ వెంకటేష్, సర్పంచ్ వెంకట్రాంరెడ్డి, వెంకట్‌రెడ్డి, శంకర్‌నాయక్, ఎంపీటీసీ సరితాగణేశ్‌గుప్తా, తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో..

యాచారం: అనారోగ్యంతో మృతి చెందిన స్నేహితుడి కుటుంబానికి చిన్న నాటి స్నేహితులు అండగా నిలిచారు. తక్కళ్లపల్లి గ్రామానికి చెందిన కంబాలపల్లి రవీందర్ ఈ నెల 6న అనారోగ్యంతో మృతి చెందాడు. నక్కర్తమేడిపల్లి ఉన్నత పాఠశాలకు చెందిన చిన్ననాటి స్నేహితులు మంగళవారం రూ.21వేలు సాయం ప్రకటించారు. అనంతరం రవీందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ముచ్చర్ల సురేష్, బింగి బీరప్ప, శ్రీశైలం, రవి, బాలరాజ్, మల్లేష్, మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

ఉనికి కోసం రాజకీయాలు

జెడ్పీటీసీ అనురాధ

ఆమనగల్లు: విపక్షాలు ప్రజా విశ్వాసాన్ని కోల్పోయాయని, ఉనికి కోసం రాజకీయాలు సాగిస్తున్నాయని జిల్లా పరిషత్ స్థాయీక సంక్షేమ స్టాండింగ్ కమిటీ చైర్మన్, జెడ్పీటీసీ అనురాధాపత్యానాయక్ అన్నారు. ఆమనగల్లు మున్సిపాలిటీ 12వ వార్డుకు చెందిన వివిధ పార్టీల నాయకులు మంగళవారం బీఆర్ఎస్ అధ్యక్షుడు మద్దూరి ఆనంద్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజారంజక పాలన కొనసాగుతుందన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ భారీ మెజార్టీతో గెలుస్తుందన్నారు. మూడో సారి సీఎం కేసీఆర్ అధికారం చేపట్టడంఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రాధమ్మ, వెంకటయ్య, రామాకృష్ణ, నిరంజన్, తదితరులు పాల్గొన్నారు.

గాంధీ ఆశయ సాధనకు కృషి

పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్

కడ్తాల్: మహాత్మ గాంధీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ పిలుపునిచ్చారు. మంగళవారం మండల పరిధిలోని మైసిగండి గ్రామంలో ఏర్పాటు చేసిన గాంధీ విగ్రహాన్ని సర్పంచ్ తులసీరాం నాయక్, పీసీసీ సభ్యుడు అయిళ్ల శ్రీనివాస్‌గౌడ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ భారత స్వాతంత్య్రం కోసం మహోద్యమం చేసిన నాయకుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, దుద్యానాయక్, జవహర్‌లాల్, హీరానాయక్, తదితరులు పాల్గొన్నారు.



గాంధీ విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న శ్రీనివాస్‌గౌడ్

లయన్స్‌క్లబ్ సేవలు విస్తృతం చేస్తాం

క్లబ్ అధ్యక్షుడు వెంకటేశర్లుగౌడ్

ఆమనగల్లు: లయన్స్‌క్లబ్ సేవలను మరింతగా విస్తృతం చేస్తామని అధ్యక్షుడు యాచారం వెంకటేశ్వర్లుగౌడ్ పేర్కొన్నారు. సమాజ సేవే లక్ష్యంగా ముందుకు వెళ్తామని తెలిపారు. మంగళవారం క్లబ్ ఆధ్వర్యంలో మూడు సిమెంట్ చైర్లు, మైక్ సెట్‌ను ప్రభుత్వాసుపత్రికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, రమేష్, వెంకట్, వెంకటస్వామి, తదితరులు పాల్గొన్నారు.



ప్రభుత్వ ఆసుపత్రికి బెంచీలు అందజేస్తున్న లయన్స్ క్లబ్ సభ్యులు

అనర్హులకు పరిహారం అందజేయొద్దు

సర్పంచ్ దూస రమేష్ తహసీల్దార్‌కు వినతి

యాచారం: అనర్హులకు పరిహారం అందజేయొద్దని సర్పంచ్ దూస రమేష్ తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. తాడిపర్తి గ్రామంలోని సర్వేనంబర్ 104లో భూదాన్ భూమికి సంబంధించి 250 ఎకరాల్లో ఫార్మాసిటీ పరిహారం పొందిన పట్టా రైతులకు ఇళ్ల స్థలాల సంబంధించి పట్టా సర్టిఫికేట్లు పంపిణీ చేయొద్దని సర్పంచ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్వే నంబర్ 104లో పేదలు సాగు చేసుకుని జీవనోపాధి పొందితే, అధికారులు ఆక్రమణదారులకు పరిహారం అందజేశారని యాచారం తహసీల్దార్ శ్రీకాంత్ రెడ్డితో చెప్పారు.

మండలం ప్రకటించేంతవరకు దీక్షలు

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలంగా ప్రకటించేంతవరకు దీక్షలు కొనసాగుతాయని జేఏసీ నాయకులు అన్నారు. మంగళవారం గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేయాలని కోరుతూ జేఏసీ నాయకులు దీక్షలు కొనసాగించారు. మండల ఏర్పాటుకు కావాల్సిన మౌలిక సదుపాయాలు, వనరులు ఉన్నాయని వారు గుర్తు చేశారు. కార్యక్రమంలో గౌడసంఘం తాలూకా కన్వీనర్ అశోక్‌గౌడ్, పవన్‌వాల్మీకి, కృష్ణయ్య, రేణురెడ్డి, శ్రీను, మల్లయ్య, కొండల్, పురుషోత్తం, తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక

ఆమనగల్లు: మాడ్గుల మండల కేంద్రంలోని ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం పద్మశాలిసంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మన్న అశోక్, ప్రధాన కార్యదర్శిగా కుకుడాల పెద్ద రాములు, ఉపాధ్యక్షుడిగా పాలాది సైదులు, కోశాధికారిగా ఏశాల శివ, కార్యదర్శులుగా మన్న కృష్ణయ్య, గోశిక రాజు, కార్యవర్గ సభ్యులుగా మన్న ప్రవీణ్, పెండం రాజు, అవ్వారి రాములు, సారంగి వెంకటేశ్వర్లు, గౌరవ అధ్యక్షుడిగా మన్న వినోద్, గౌరవ సలహాదారులుగా గంజి రమేష్, ఏశాల వెంకటేశ్వర్లు, గుర్రం సంతోష్‌బాబు ఎన్నికైయ్యారు.

ఉత్తమ అవార్డుకు ఎంపిక

ఇబ్రహీంపట్నం రూరల్: ఇబ్రహీంపట్నం 108 సిబ్బంది కొండల్, పైలెట్ జగన్‌లకు ఉత్తమ అవార్డులు లభించాయి. రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్‌లో విద్యాశాఖ మంత్రి సబితారెడ్డి, కలెక్టర్ హరీశ్ అందజేశారు.



సిబ్బందిని ప్రశంసిస్తున్న జిల్లా వైద్యాధికారి వెంకటేశ్వరరావు

ఉత్తమ అటెండర్‌కు సన్మానం..

మండల ప్రజా పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో అటెండర్‌గా పనిచేస్తున్న యాకూబ్ ఎంపీపీ కృపేశ్, ఎంపీడీఓ వెంకటమ్మలు మంగళవారం సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మంచిరెడ్డి ప్రతాప్‌రెడ్డి, పీఆర్ డీప్యూటీ ఈఈ శ్రీనివాస్‌రెడ్డి, ఏఈ ఇంద్రసేనారెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు మొద్దు అంజిరెడ్డిలు శాలువ కప్పి సన్మానించారు.

తలకొండపల్లి: ఉత్తమ ఉపాధిహామీ ఆపరేటర్‌గా స్వామినాథ్ ఎంపికయ్యాడు. ఈ మేరకు మంత్రి సబితారెడ్డి చేతులమీదుగా అవార్డును అందుకున్నారు.

యాచారంలో..

యాచారం: ఉత్తమ ఎంపీడీఓగా విజయలక్ష్మీ ఎంపికయ్యారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, నర్సరీల్లో మొక్కలు పెంపకం, సంరక్షణ, గ్రామ పంచాయతీల్లో రికార్డుల తనిఖీలు, విధి నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నందునా ఉన్నతాధికారులు జిల్లా ఉత్తమ ఎంపీడీఓగా ఎంపిక చేశారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా కలెక్టర్ కార్యాలయంలో మంత్రి సబితారెడ్డి, కలెక్టర్ హరీష్ అవార్డుతో పాటు ప్రశంసాపత్రం అందజేశారు.



అవార్డు అందుకుంటున్న ఎంపిడీఓ విజయలక్ష్మీ



అటెండర్ యాకూబ్‌ను సన్మానిస్తున్న ఎంపీపీ కృపేశ్, అధికారులు

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



నియామక పత్రం అందజేస్తున్న కృష్ణ మాదిగ

ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ పోతుగంటి కృష్ణమాదిగ

కడ్తాల్: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కో కన్వీనర్ పోతుగంటి కృష్ణమాదిగ అన్నారు. ఈ నెల 28న కల్వకుర్తిలో నిర్వహించనున్న మాదిగల విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. మంగళవారం చరికొండ నూతన గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా అరవింద్ మాదిగ, ఉపాధ్యక్షుడిగా నాగిళ్లయాదగిరి, ప్రధాన కార్యదర్శిగా కృష్ణ మాదిగ, ప్రచార కార్యదర్శిగా మహేశ్, రాజు, కార్యదర్శిగా నవీన్, సహాయ కార్యదర్శులుగా శివానంద్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ నరేశ్‌మాదిగ, కొండల్‌మాదిగ, మహేశ్, ఈర్లపల్లి మహేశ్, శ్రీరాములు పాల్గొన్నారు.

విద్యార్థి ఆత్మహత్యను నిరసిస్తూ..

- ఎన్ఎస్‌యూఐ ధర్నా
- బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని మొర

ఇబ్రహీంపట్నం రూరల్: శ్రీచైతన్య కళాశాలలో ఇంటర్మీడియట్ విద్యార్థి గౌతమ్ ఆత్మహత్య చేసుకున్న విషయాన్ని తెలుసుకొని ఎన్ఎస్‌యూఐ విద్యార్థి సంఘం నాయకులు నందకిషోర్ ఆధ్వర్యంలో ఆందోళన చేపట్టారు. విద్యార్థి అత్మహత్యకు కారణమైన వారిని శిక్షించాలని, మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు. ధర్నా చేస్తున్న నాయకులను సోమవారం అర్ధరాత్రి ఆదిబట్ల పోలీసులు అరెస్టు చేశారు.

రాత్రికి రాత్రే ఖాళీ..

గౌతమ్ ఆత్మహత్య చేసుకోవడంతో క్యాంపస్‌లో అలజడి మొదలైంది. కళాశాల సిబ్బంది రాత్రికి రాత్రే విద్యార్థుల తల్లిదండ్రులకు ఫోన్లు చేసి సెలవులు ప్రకటించారు. దీంతో రాత్రికి రాత్రే కళాశాల ఖాళీ అయ్యింది.

పోలీసుల భద్రతలో కళాశాల..

విద్యార్థి ఆత్మహత్య విషయంపై ఎలాంటి ఆందోళనలు జరగకుండా పోలీసులను మోహరించారు. కళాశాల గేటు నుంచి లోపలి వరకు బందోబస్తు ఏర్పాటు చేశారు.